ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం

ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి



WEDNESDAY 24TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 177 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 24 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 177 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కుంభమేళా చేసుకున్న పుణ్యమేంది..
# మేడారం చేసుకున్న పాపమేంది

**ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే**
**కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్**
**మేడారం సందర్శన..అభివృద్ది పనులపై సమీక్ష**
**జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు**
**గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు**
**నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి**

ములుగు,సెప్టెంబర్23: ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర





## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి




## కెసిఆర్ కుటుంబ జల్సాలకు
# రాష్ట్రం తాకట్టు

మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం,సెప్టెంబర్23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ

## జిఎస్టీపై ఎనిమిదేళ్లుగా దోపిడీ

### ఇప్పుడేమో సంబరాలా: పొన్నం ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్23: జీఎస్టీ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశ ప్రజలను దోచుకునేందుకే నాడు జీఎస్టీని ఆయుధంగా వాడారని, వాళ్లే పన్నులు వేసి, వాళ్లే తగ్గించి, ఇప్పుడు వాళ్లే సంబురాలు చేసుకుంటున్నారని దీనిని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా జీఎస్టీ పేరుతో పేదల రక్తం తాగి ఇప్పుడు పేదలకు లబ్ధి చేసినట్టు-బిజెపి నాయకులు బిల్డప్ ఇస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా అని, ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడికి అందలేదన్నారు.



## పిసి ఘోష్ కమిషన్ నివేదికను
# కొట్టేయండి



హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్

## మిషన్ భగీరథతో
# 42వేల కోట్లు వృధా

మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



# కుంభమేళా చేసుకున్న పుణ్యమేంది.. మేడారం చేసుకున్న పాపమేంది

మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను

అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.



# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

మంచిర్యాల,సెప్టెంబర్23: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు.

పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు. అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

న్యూఢిల్లీ,సెప్టెంబర్23: కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని, అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

నల్లగొండ,సెప్టెంబర్23:బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# బాలికపై అత్యాచారం.. అబార్షన్ తో వైద్యం వికటించి మృతి





అభంశుభం తెలియని 17ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరిగింది. దీంతో ఆ బాలిక అత్యాచారానికి గురై గర్భం దాల్చింది. అయితే గర్భాన్ని తొలగించడానికి హాస్పిటల్ కి వెళ్లి.. వైద్యుల సూచన మేరకు అబార్షన్ మాత్ర తీసుకున్న మరుసటి రోజు తీవ్ర రక్తస్రావంతో మరణించింది. ఈ దుర్ఘటన సర్వత్రా విషాదం నింపుతోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..

**లైంగిక దాడితో గర్భం**

మహారాష్ట్ర లోని యావత్మల్కు చెందిన విద్యార్థిని గతేడాది డిసెంబరు నుంచి 28ఏళ్ల ట్యూషన్ టీచర్ సందేశ్ గుండేకర్ వద్ద చదుకోవడానికి వెళ్తుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని గుండేకర్ విద్యార్థినిని మోసగించి అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీని ఫలితంగా బాలిక గర్భం దాల్చింది. విద్యార్థిని ఆరోగ్యం క్షీణించడంతో విషయం బయటపడింది. దాంతో భట్కూలి పోలీసులు ట్యూషన్ టీచర్ సందేశ్ గుండేకర్పై అత్యాచారం కేసు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. సమాజానికి భయపడ్డ బాలిక తండ్రి కుమార్తెను పుసద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడి వైద్యుడు అబార్షన్ మాత్రను ఇచ్చాడు. కానీ మాత్ర తీసుకున్న కొద్ది గంటల్లోనే విద్యార్థినికి తీవ్రరక్తస్రావం అయ్యింది. పరిస్థితి విషమించి ఆమె స్పృహ కోల్పోయింది. వెంటనే మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ పరిస్థితి విషమించడంతో నాందేడ్లోని ఒక పెద్ద ఆసుపత్రికి తరలించారు. అయితే బాలిక అక్కడ చికిత్స పొందుతూ మరణించింది.

**వైద్యుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు**

బాలికకు అల్ట్రాసౌండ్ లేదా ఇతర పరీక్షలు చేయకుండానే అబార్షన్ మాత్ర ఇవ్వడంపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంపిటి) చట్టం ప్రకారం గర్భం ఎక్కువ దశలో ఉంటే అబార్షన్ కోసం ప్రత్యేక పద్ధతులు, వైద్య మద్దతు అవసరం. కానీ ఈ కేసులో వైద్యులు అలా చేయలేదనే ఆరోపణలు వస్తున్నాయి. వైద్యుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని బాలిక బంధువులు ఆరోపిస్తున్నారు. సదరు ట్యూషన్ టీచర్ పలుమార్లు అత్యాచారానికి పాల్పడినా బాలిక తన కుటుంబసభ్యులకు చెప్పకపోవడంతో విషాదంతో బాలిక మరణించింది. పిల్లలు తమకు ఏ కష్టం వచ్చినా వెంటనే తల్లిదండ్రులకు, పెద్దలకు చెప్పాలి. వారి సాయంతో సమస్యను పరిష్కరించుకోవాలి. లేకపోతే ఇలాంటి అనర్థాలే జరుగుతాయి.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను

# కొట్టేయండి

**హైదరాబాద్,సెప్టెంబర్23:**

సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

### విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం

హైదరాబాద్,సెప్టెంబర్23(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్

మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## ఇరాన్‌లో ఏటా పెరుగుతున్న మరణశిక్షలు

### ఆందోళన వ్యక్తం చేస్తున్న మానవహక్కుల సంఘాలు

టెహ్రాన్,సెప్టెంబర్23: ఇరాన్‌లో మరణశిక్షలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇరాన్‌లో ఏటా మరణశిక్షలు ఆందోళనకర రీతిలో పెరుగుతున్నాయి. గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ఈ శిక్షలను ఇరాన్ అమలు చేయడం గమనార్హం.. గతేడాది దాదాపు 975 మందికి మరణశిక్ష అమలు చేసినట్లు- అంచనా. ఈ ఏడాది ఇప్పటికే ఆ సంఖ్య దాటిపోయిందని నార్వే కేంద్రంగా పని చేసే ఐహెచ్‌ఆర్ వెల్లడించింది. బాహ్య ప్రపంచానికి తెలిసిన దానికంటే వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువగానే ఉండవచ్చని ఐహెచ్‌ఆర్ డైరెక్టర్ మహమూద్ అమిరీ-మొగద్దాం పేర్కొన్నారు. గడిచిన వారం వ్యవధిలోనే 64 మందికి మరణశిక్ష అమలు చేసిందని, సరాసరి నిత్యం తొమ్మిది మందిని ఉరి తీసినట్లు- ఇరాన్ మానవ హక్కుల బృందం వెల్లడించింది. మొత్తంగా ఏడాది ఇప్పటికే 1000 మందికి మరణదండన అమలు చేసిందని అంచనా వేసింది.

గతంలో అనేక విధాలుగా మరణదండన అమలు చేసిన ఇరాన్.. ప్రస్తుతం ఉరిశిక్ష ద్వారానే ఎక్కువగా అమలు చేస్తోందని సమాచారం. అత్యధికం జైళ్లలో చేపడుతున్నప్పటికీ.. బహిరంగ శిక్షలు కూడా చేపడుతోంది. హత్య, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఈ తీవ్ర శిక్ష విధించి అమలు చేస్తోంది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సహా పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల ప్రకారం.. చైనా తర్వాత అత్యధిక సంఖ్యలో మరణదండన అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ రెండో స్థానంలో ఉంది. బీజింగ్ ఏటా వేలాది మందికి మరణశిక్ష అమలు చేస్తుందనే వాదన ఉన్నప్పటికీ.. ఈ విషయంలో పూర్తి వివరాలు అందుబాటులో లేవు.

## ప్రభుత్వ నిధులతో బహుమతులు ఇవ్వొద్దు: కేంద్రం ఆదేశాలు

కేంద్ర ప్రభుత్వం ఈ దీపావళి సందర్భంగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగంను అరికట్టడానికి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఏ విధమైన బహుమతులు లేదా మర్యాదపూర్వక కానుకలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగించరాదని స్పష్టంగా ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.ఈ నిర్ణయం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయాల విభాగం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలు,

కార్యాలయాలకు ఒక సందేశాన్ని పంపింది. అందులో, ప్రభుత్వ నిధులతో స్వీట్లు, డ్రై ఫ్రూట్స్ లేదా ఇతర బహుమతులు కొనుగోలు చేయడాన్ని ఖచ్చితంగా నిషేధించారు.ప్రభుత్వ నిధులతో స్వీట్లు, డ్రై ఫ్రూట్స్ లేదా ఇతర బహుమతులను కొనుగోలు చేయడాన్ని స్పష్టంగా నిషేధించింది. అయితే ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం, ప్రజాధనం సరైన మార్గంలో ఉపయోగపడేలా చూడటం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగంలో ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇది కేవలం ఒక తాత్కాలిక నిర్ణయం కాదని.. ప్రభుత్వం చాలా కాలంగా అనుసరిస్తున్న వ్యూహంలో భాగంగా నిలుస్తోంది.దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి పొదుపు చర్యలు చేపడుతోంది.

పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో జరిగే అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఆ నిధులను అత్యవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు మళ్లించాలనేది ప్రభుత్వ ఆలోచన. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా బాధ్యతాయుతమైన వైఖరిని ప్రోత్సహించడమే కాకుండా పన్ను చెల్లింపుదారుల డబ్బును వివేకంతో ఉపయోగిస్తున్నామనే సందేశాన్ని కూడా ప్రజలకు పంపుతుంది.ప్రభుత్వ ఆదేశం ప్రకారం..

**దీపావళికి మాత్రమే పరిమితం కాకుండా**

ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రజాధనాన్ని ఉపయోగించి గిఫ్టులు ఇవ్వకూడదు. ఈ నిర్ణయం ద్వారా ప్రజాధనం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగపడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందేశం కేవలం దీపావళికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని పండుగలు, ప్రత్యేక సందర్భాల్లోనూ వర్తింపజేయాలని నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఒకవైపు ఆర్థిక క్రమశిక్షణను పెంచితే.. మరోవైపు ప్రజాధనం పట్ల తన బాధ్యతను కూడా చాటిచెబుతోంది.

# ఆధ్యాత్మిక మార్గంలో యువత..

## సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న యువత
## సమాజానికి ఆదర్శంగా..దుర్గాభవాని కమిటీ

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)**

దేవీ శరన్నవరాత్రులు ఎంతో విశిష్టమైనవి .. శక్తి స్వరూపిణి అయిన జగన్మాత తొమ్మిది రోజుల పాటు పోరాడి మహిశాసురుడిని వధించింది. దానికి ప్రతీకగా దేవీ శరన్నవరాత్రులు నిర్వహించి ఆపై విజయదశమి జరుపుకుంటాము.. ఇది చెడుపై మంచి సాధించిన గెలుపుకి ప్రతీక .. ఈ గొప్ప వేడుకల్ని ఘనంగా నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తి భావన ..మంచి వైపు నడవాలనే స్ఫూర్తి అలవడుతాయి ..ముఖ్యంగా యువత ఇందులో భాగమైతే ..బాధ్యతల్లో ముందుంటే అది భావితరాలకు మరింత స్ఫూర్తిగా నిలుస్తుంది..

పొత్కపల్లి యువత గత దశాబ్దకాలంగా దుర్గాభవాని కమిటీగా ఏర్పాటై భవాని మాత సేవలో తరిస్తూ .. మన సనాతన ధర్మాన్ని ,భక్తి మార్గాన్ని భావి తరాలకి అందిస్తుంది ..యువత అంటే మనకు ఉండే ఆలోచనలకి ఆమడదూరంలో ఉంటూ ..మన ధర్మానికి, భక్తిగా చిరునామాగా నిలుస్తూ పొత్కపల్లి యువత భవాని సేవలో దశ్జబ్దకాలంగా త్రికరణశుద్ధిగా ముందుకు సాగుతుంది. ఓదెల మండలంలోని..ఎంతో ప్రాచుర్యం పొందిన పొత్కపల్లి శివాలయంలో
గత దశాబ్ద కాలంగా భవాని మాత ఉత్సవాలు స్థానిక యువత ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తు..హిందూ ధర్మ పరిరక్షణకు మేము సైతం ..చెడుపై పోరాటానికి సిద్ధం అంటూ భక్తిభావంతో ముందుకు సాగుతున్నారు ..పొట్కపల్లి గ్రామ యువత కులాల కతీతంగా భవాని మాత కమిటీగా ఏర్పడి,భవాని మాత ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తు...ఎందరిలోనో స్ఫూర్తి నింపుతున్నారు మన ధర్మాన్ని , మన భక్తి మార్గాన్ని భవిష్యత్తు తరాలకు అందించడమే కాక ..ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి కలిగించేలా ..ఆనాడు మరాఠా రాజ్య స్థాపకుడైన చత్రపతి శివాజీ మహారాజ్ భవాని మాత ఉత్సవాలను ప్రారంభిస్తే..దానిని మరింత ఘనంగా ముందుకు తీసుకెళ్లడానికి పొత్కపల్లి యువత సంకల్పించారు.. సమాజ హితమే తమ అభిమతంగా దశాబ్దకాలంగా భావాన్ని మాత ఉత్సవాలని అకుంఠిత దీక్షతో చేస్తున్నారు

ఓ పక్క కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే..మరోపక్క భవాని మాలలు ధరించి భక్తిని ,బాధ్యతలని



సమపాళ్లలో నిర్వర్తిస్తూ ..యువతకి ఒక మార్గాన్ని ..జీవనవిధానాన్ని చూపిస్తున్నారు .. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజాన్ని మంచి దిశగా ప్రోత్సహిస్తున్నారు..పొత్కపల్లి లో ప్రాచీన శక్తివంతమైన శివాలయాన్ని పునర్ నిర్మించడంలో కీలక పాత్ర పోషించి మన సంస్కృతి ఎప్పటికి శిధిలంకాదని సువర్ణాక్షరాలతో లిఖిస్తున్నారు.. ఓ పక్క భక్తి భావంతో పాటు సామజిక స్ఫూర్తిని రగిలిస్తున్నారు.. ప్రాణరక్షకవచం అయిన హెల్మెట్ ధరించాలని .. స్థానిక వ్యాపారులని ప్రోత్సహించాలని ..స్వదేశీ ఉత్పత్తులు కొనడం దేశభక్తికి శోభా అని ..విద్యతోనే వెలుగు విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని గుర్తు చేస్తూ అందరిలో చైతన్యం తీసుకువస్తున్నారు.. మాదకద్రవ్యాలు ,మద్యం, జూదం జీవితం చెడగొట్టే మార్గాలు అని ..వాటికీ దూరంగా ఉండి భవిష్యత్తుని వెలిగించండి అని యువతకి హితబోధ చేస్తున్నారు ..నవరాత్రి ఉత్సవం ఒక ఆనందం మాత్రమే కాదు మనఊరిని ఒకటిగా నిలబెట్టే శక్తి అని చెబుతా ..రాక్షస సంహారానికి ప్రతీక అయిన నవరాత్రులని ఘనంగా నిర్వహిస్టు ..నవ సంకల్పంతో ముందుకు సాగుతూ ..యువత అంటే ఇలానే ఉండాలి అనే స్ఫూర్తిని ప్రతివో ఒక్కరిలో కలిగిస్తూ ..పొత్కపల్లి యువత ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు..

## మీ పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్న మీకు అండగా నేను ఉంటాను.

ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్
ఘనంగా అనాధ పిల్లల జన్మదిన వేడుకలు
బాలవికాస మహాసభల్లో పాల్గొని ప్రసంగించిన ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్.





**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

జమ్మికుంట బాలవికాస ఆధ్వర్యంలో బాలవికాస మహాసభ, అనాధ పిల్లల జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్ పాల్గొని మాట్లాడుతూ మీ పిల్లలకు చదువులో గాని ఉద్యోగంలో గాని ఎలాంటి అవసరం వచ్చినా మీకు మీ కుటుంబాలకు అండగా నేనుంటానని సబ్బాని హామీ ఇచ్చారు. గ్రామాల్లో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ బాలవికాసం పేదలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే అనేకమంది యువతి యువకులు డిగ్రీలు పీజీలు చేసి ఏలాంటి ఉపాధి లేక ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్నారని అలాంటి వారికి నా వంతు సహకారాన్ని అందిస్తానని నేను కూడా పేద బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన వ్యక్తిని అని సబ్బాని అన్నారు. విద్యార్థులు చదువు ద్వారానే ఏదైనా సాధించగలరని చదువుకునే వారికి పేదరికం అడ్డు కాదని ఉదాహరణ నా జీవితమే అని అన్నారు. ఎంతో మంది నిరుపేదలకు అనాధలకు అండగా ఉంటున్న బాలవికాస వ్యవస్థాపకురాలు బాలమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హనుమాన్ దేవస్థానానికి 20 లక్షల మంజూరు...

- ఏళ్లుగా నోచుకోని దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహర్దశ.
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు.

**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రథంలో ముందుకు వెళ్తున్నాయని హనుమాన్ దేవస్థాన చైర్మెన్ కొలిపాక శంకర్ అన్నారు.మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి,కమిటీ హాల్ కు 20 లక్షల ఎస్డిఫ్ నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేపించడానికి కృషి చేసిన ప్రణవ్ కు,జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.హుజూరాబాద్ నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవస్థానాన్నీ ఏళ్లుగా పాలించిన పాలకులు పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం రోజున ఇచ్చిన మాట ప్రకారం ప్రణవ్ నిధులు కేటాయించారని,హిందుత్వం అని చెప్పే ఈ ప్రాంత ఎంపీ ఆలయాలకు ఏం నిధులు కేటాయించారో తెలపాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో గుళ్లు,బడులు అభివృద్ధి జరుగుతున్నాయని ఇది శుభపరిణామమని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషకం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో దొంగల బీభత్సం

### రెండు లక్షల 50 వేలు అపహరణ

### విచారం చేపట్టిన పోలీసులు



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

ఇల్లందకుంట మండలం మల్యాల (గాంధీనగర్) గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు గూడెపు మల్లమ్మ ఇంటి ముందు వరండాలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాలోని లాకర్ తాళం పగలగొట్టి అందులో ఉన్న రెండు లక్షల 50 వేల రూపాయలను దొంగిలించినట్లు మల్లమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలాన్ని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ పరిశీలించి నిందితుడి బొటనవేలి గుర్తులను సేకరించారు.

# పేదవారికి అండగా బాల వికాస స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుంది.



బాలవికాస స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన అనాధ పిల్ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్




**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 23/అక్షర న్యూస్:**

జమ్మికుంటలో బాలవికాస స్వచంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాథ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో బిజెపి నాయకులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూపేదవారికి అండగా ఉండాలని బాలవికాస కృషి చేస్తుందని అన్నారు. నిన్ననే ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం అయ్యింది.అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు.ఇప్పుడే అమ్మవారిని దర్శించుకుని వచ్చిన. మనం ఎక్కువ పూజించుకొనేది అమ్మవార్లనే. మన దేశ సంప్రదాయంలోనే మహిళలను పూజించుకునే గొప్పతనం ఉంది.

అన్ని పండుగల్లో కొలిచేది మహిళలనే. ఇప్పుడు మహిళల పండుగ జరుగుతోంది.
స్త్రీలు పట్టించుకున్న ఇల్లు మాత్రమే గొప్పగా ఉంటుందని అన్నారు.భర్త చనిపోతే పిల్లలను సర్వస్వంగా భావించి ఆడవారు పెళ్లి చేసుకోకుండా ఉంటారు. తప్ప మగవారు ఉండలేరు.స్త్రీకి తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుంది అంటారు.ఆడపిల్ల అమ్మగారి ఇంటికి వస్తే ఎలా ఉంటుందో.. నేను హుజూరాబాద్ కి వస్తే అలా ఉంటుంది.ధర్మం న్యాయం శాశ్వతం.
మంచి చెడు తర్కించే సత్తా ప్రజలకు ఉంది అని నమ్మే వాడిని నేను అని ఈటల అన్నారు.
బాలవికాస ఎలా పేదలకోసం పని చేస్తుందో..
నేను కూడా ఉన్నంత కాలం పేదల కోసం పనిచేస్తా అని హామీ ఇస్తున్నా అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బాలమ్మ, ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్, బాలవికాస స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడినిచ్చే రాశి స్విఫ్ట్ పత్తి విత్తనం మెగా ఫీల్డ్ డే



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

ఇల్లందకుంట మండలం మర్రివానీపల్లె గ్రామంలో రైతు రాజిరెడ్డి పత్తి చేనులో రాశి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ బిజినెస్ మేనేజర్ ప్రదీప్ కుమార్, టెర్రిటరీ సేల్స్ మేనేజర్ వెంకటరమణా రెడ్డి లు మాట్లాడుతూ రాసి స్విఫ్ట్ అనే హైబ్రిడ్ పత్తి తొందరగా కాపుకు వచ్చే రకమని, ప్రతికూల వాతావరణం లో రసం పీల్చె పురుగులను సమర్థవంతంగా తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకునే సామర్థ్యం కలిగి ,రైతులకు అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి 400 మంది పత్తి రైతులు,డీలర్లు, కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రకాష్ ఫర్టిలైజర్ సతీష్ అలాగే కంపెనీ సిబ్బంధి గడ్డి శ్రీనివాస్, హరీష్, కోట శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సూచన మేరకు ఓదెల మండల కేంద్రం లో జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గిపు నిర్ణయం తీసుకున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ
..జీఎస్టీ తగ్గింపు తో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలుజరుగుతుందని జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ అన్నారు..జీఎస్టీ తగ్గిపుతో దసరా పండగ ఘనంగా చేసుకునే అవకాశం ప్రతి పేదకుటుంబానికి దక్కిందని అలాగే అనేక ఔషధాల ధరలు తగ్గింపుతో జబ్బుతో బాధపడుతున్న ప్రజలకు మేలుజరుగుతుందని .తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేణుకాదేవి పుల్లూరి పృధ్వీరాజ్ కుమారస్వామి చారి సత్యనారాయణ పద్మ రాచర్ల అశోక్ రామినేని రాజేంద్రప్రసాద్ సారంగం తదితరులు పాల్గొన్నారు..



## పట్టణ పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తాం.

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్.సి.ఐ ప్రాంతంలో చెత్తను వేస్తున్నారని, అటువంటి వారికి భారీ జరిమానా విధిస్తామని మున్సిపల్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రతి వార్డుకు నిత్యం సూపర్ క్యారీ వ్యాన్లు, ట్రాక్టర్లు, ప్రతి రోజు వార్డులకు వస్తాయని, కానీ ప్రజలు గమనించక రోడ్లపై, ఎక్కడపడితే అక్కడ వేస్తూ దోమలు ప్రబలడానికి కారకులు అవుతున్నారని, పర్యావరణాన్ని పాడుచేస్తున్న వారిపై మున్సిపల్ కటినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలో ప్రజలు అందరూ చెత్తను ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ వాహనానికి అందిస్తున్నారని, కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎఫ్.సిఐ. ప్రాంతంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించి జరిమానా బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సిపాయిలుగా పని చేస్తున్న చెత్తను రోడ్లపై వేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అయి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు గమనించి, చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుధ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం



ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా
దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చుకోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై

# శరన్నవరాత్రులు

### గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

### భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



విజయవాడ,సెప్టెంబర్23: శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.

దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ సిబ్బంది చెప్పారు.

# ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

## కెరీర్ ఆవకాశాలకు పెద్దపీట



బీజింగ్,సెప్టెంబర్23: 'అమెరికా ఫస్ట్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది. కాగా, ఐటీ-వల ట్రంప్ హెచ్ -1బి వీసా దరఖాస్తు వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడింది. విదేశీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలంటేనే బెంబెలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

## వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే

## కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్23: హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.



# లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో కస్టమ్స్ దాడులు

## నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ నివాసాల్లో సోదాలు

కొచ్చి,సెప్టెంబర్23: మలయాళం స్టార్ హీరోస్ దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమరన్ నివాసాలపై కస్టమ్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడులు మంగళవారం కొచ్చిలో పృథ్వీరాజ్ థేవరాలోని ఇంట్లో, అలాగే దుల్కర్ సల్మాన్ పనమ్పిల్లి నగర్‌లోని ఇంట్లో జరిగాయి. పృథ్వీరాజ్ తిరువనంతపురంలోని ఇంటిని కూడా అధికారులు తనిఖీ నిర్వహించారు. భూటాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌పై కస్టమ్స్ అధికారులు దేశవ్యాప్తంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖుల ఇళ్లపై దాడులు చేపట్టారు. కేరళలోని కొచ్చి, కోజికోడ్, మలప్పురంతో సహా దాదాపు 30 ప్రాంతాల్లో ఈ దాడులను ఏకకాలంలో కస్టమ్స్ అధికారులు చేపట్టారు. ఈ ఆపరేషన్‌కు 'నమ్‌కూర్' అని పేరు పెట్టారు. భూటాన్ సైన్యం ఉపయోగించిన లగ్జరీ కార్లను వేలంలో తక్కువ ధరలకు విక్రయించారు. అయితే ఈ పాత వాహనాలను కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా భారత్‌లోకి అక్రమంగా తరలిస్తున్నట్లు- కస్టమ్స్ అధికారులకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో దేశ వ్యాప్తంగా పలువురు, సినీ , రాజకీయ, వ్యాపార ప్రముఖుల నివాసాలపై కస్టమ్స్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ హై-ఎండ్ వాహనాలను ముందుగా హిమాచల్ ప్రదేశ్‌కు అక్రమంగా రవాణా చేసి,
అక్కడ తాత్కాలిక చిరునామాలతో రిజిస్టర్ చేసుకుంటారు ఈ లగ్జరీ కార్ల ముఠా. ఆ తర్వాత వీటిని ప్రముఖ సినీ నటు-లు, వ్యాపారవేత్తలకు ఓ ముఠా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ అక్రమ రవాణా కోసం ఏజెంట్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు- చేసుకున్నారని అధికారులు తెలిపారు. భూటాన్- భారత్ మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల్లోని లసుగులను ఉపయోగించుకుని ఈ స్మగ్లింగ్‌కు పాల్పడు తున్నారని సమాచారం. భూటాన్‌లో ఈ వాహనాలను వేలంలో కొనడం చట్టబద్ధమే అయినప్పటికీ, భారత్‌లోకి సరైన పన్నులు చెల్లించకుండా తీసుకువచ్చి అమ్మడం కస్టమ్స్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ కేరళ, లక్షద్వీప్ కమిషనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. సినీనటు-ల ఇళ్లతో పాటు- కలమస్సేరిలోని వ్యాపారవేత్తల నివాసాలు, మలప్పురం, కోజికోడ్‌లోని కార్ డీలర్‌షిప్‌లపై కూడా అధికారులు దాడులు చేస్తున్నారు. ఈ వాహనాలను కొనుగోలు చేసిన వారి జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఆ జాబితాలోని ప్రముఖుల ఇళ్లలో సోదాలు చేసి, నిజానిజాలను నిర్ధారించుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.



# నాణ్యమైన వైద్యం, విద్య లక్ష్యం..

**–వాటి ప్రమాణాల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు**
**– ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ**
**– పరుగెడుతూ.. పరిగెత్తిస్తూ.. ప్రగతి పథములో సాగుతూ..**
**– ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు..**
**– "అక్షరం ప్రతినిధి"తో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**– ఏడాది పదవీకాలంలో జిల్లా పాలనపై తనదైన ముద్ర వేసుకున్న కలెక్టర్**

**దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి, పెద్దపల్లి**

సమాజంలో అందరికీ అవసరమైన విద్య, వైద్యం ను నాణ్యమైన ప్రమాణాలతో అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యం, విద్యను సామాన్యులకు అందించేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్య వైద్యము ద్వారానే మెరుగైన సమాజం ఏర్పాటు సాధ్యమవుతుందని అందుకే తాను ఈ రెండు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా ఏడాది పదవీకాలం పూర్తి చేసుకున్న కోయ శ్రీ హర్ష ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేస్తూ, వన్ మ్యాన్ ఆర్మీలా ప్రజాసేవకు అంకితమయ్యారు. రాజకీయ ఒత్తిళ్లు, ఉన్నత అధికారుల ప్రెషర్స్ తట్టుకొని జిల్లా పాలనపై తనదైన ముద్ర వేసుకున్నారు. మొదట ఉద్యోగుల మీద సస్పెన్షన్ వేటు వేస్తూ హడలెత్తించిన కలెక్టర్... ఆ తర్వాత అధికార యంత్రాంగాన్ని గాడిలో పెట్టి, వేగవంతంగా పనులు జరిగేలా జిల్లా పాలనపై పట్టు సాధించారు.తాను పరిగెడుతూ.. తన కిందిస్థాయి అధికారులను పరిగెత్తిస్తూ.. అభివృద్ధిలో, సంక్షేమంలో జిల్లాను ముందు వరసలో నిలబెట్టేందుకు నిత్యం జిల్లాలో పర్యటనలు చేస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ప్రజా సమస్యలకు కూడా పరిష్కరించేందుకు సమయం కేటాయిస్తూ.. అలుపెరుగని విధంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం "అక్షరం ప్రతినిధి"కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యం**

పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరిచి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నాం. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాలు ఏర్పాటుచేసి అరుదైన శస్త్ర చికిత్సలతో పాటు కంటి, దంత వైద్య శస్త్ర చికిత్సలు అందిస్తున్నాం. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రాలలో ఓపి పెరగడంతో పాటు ఇన్ పేషంట్ల సంఖ్య, డెలివరీల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిపోయింది.



ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందిస్తున్నాం. అన్ని రకాల వైద్య నిపుణులు ఉండటం వల్ల చాలా రకాల ఆపరేషన్లు చేపడుతున్నారు. ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం అవసరమైన చోట వైద్యులు ఇతర సిబ్బంది నియమించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.






**విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు**

వైద్య రంగంలో మార్పులు వెంటనే చూడగలుగుతున్నాం. విద్య రంగంలో పెనుమార్పులను త్వరలో చూడబోతున్నాం. విద్య ప్రమాణాల మెరుగు కోసం నిత్యం పర్యవేక్షించడంతో పాటు ఉపాధ్యాయులతో ప్రతి వారం కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. అవసరమైన చోట ఇప్పటికీ 20 మంది వాలంటీర్లను నియమించుకునే అవకాశం కల్పించాం. 60కోట్ల రూపాయలతో పాఠశాలలో మౌలిక వసతులతో పాటు ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నాం. కార్పొరేట్ స్థాయిలో సామాన్యులకు విద్యా అందించే ప్రయత్నం జరుగుతుంది. త్వరలోనే విద్యారంగంలో మెరుగైన ఫలితాలను మనం చూస్తాం.

**భూభారత్తో రైతుల సమస్యలకు పరిష్కారం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రూపొందించిన భూభారతి ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం భూభారతిలో 15950 దరఖాస్తులు రాగా, 7600 దరఖాస్తులు పరిష్కరించే విధంగా ఉన్నాయని, ఇప్పటివరకు 2700 సమస్యలు పరిష్కరించినట్టు తెలిపారు. గ్రామ పరిపాలన అధికారి వ్యవస్థ రావడంతో సమస్యలను మరింత తొందరగా పరిష్కరించేందుకు





ప్రయత్నం చేస్తున్నాం. దశలవారీగా భూభారతిలో రైతుల భూమి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం.

**ఎన్ టి పి సి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు**

జిల్లాలో ఉన్న ఎన్టిపిసి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి ఏటా ఐదు నుండి ఆరు కోట్లు మాత్రమే ఇస్తుండగా, ఏడాది 16 కోట్ల ఇవ్వడానికి ఎన్టిపిసి ముందుకు రావడం అభినందనీయం. ఆ సంస్థ ఇచ్చే నిధులతో రామగుండం కార్పొరేషన్ లో పరిధిలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల పరిష్కారంతో పాటు సౌకర్యాల కల్పనకు ఖర్చు చేయడానికి ప్రాణాలిక రూపొందించాం. ఈసారి ఎక్కువగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఖర్చు చేయాలని నిర్ణయించాం.

ఎన్టిపిసి, సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్ సహకారంతో జిల్లాలో పాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. %త్జూఎ% సహకారంతో ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టగా గత ఎడాది కలెక్టరేట్లో సోలార్ ప్లాట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

**వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం**

పెద్దపల్లి జిల్లా వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి తగిన ప్రోత్సాహం కల్పిస్తున్నాం ఆధునాతన పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా రైతులను చైతన్యం చేసే కార్యక్రమాలు చేపడుతున్నాం. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం. ఆయిల్ ఫామ్ లో ప్రత్యామ్నాయ కోకో పంట సాగును ప్రోత్సహిస్తున్నాం. ముఖ్యంగా వరి ధాన్యం కొనుగోలు సమయంలో ఏలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకొని, 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసాం. ఇటీవల యూరియా కొరత సమస్య తలెత్తిన సందర్భంగా రైతులకు సమస్యలు లేకుండా పకడ్బంది చర్యలు చేపట్టాం.





**విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

విధుల పట్ల అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పనిచేసే అధికారులకు మంచి ప్రోత్సహం అందిస్తాం. ఎవరి పని వారు చేసుకోవాలి. ఎవరిని ఇబ్బంది పెట్టాలని ఆలోచన నాకు ఉండదు. శాఖ పనులతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు దృష్టి సారించాలి. ఉద్యోగం పరంగా అలసత్వంగా వ్యవహరించినా, అవినీతి, అక్రమాలకు పాల్పడిన కఠినంగా వ్యవహరించక తప్పదు.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశాం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసి పెట్టాం. ప్రస్తుతం రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల నిర్వహణకు అధికారులను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నాం..ఇక తనపై వచ్చే ఆరోపణలు, విమర్శలకు తాను స్పందించబోనని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. అలిగేషన్ వస్తుంటాయి, పోతుంటాయి.. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను అని చెప్పారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సేవలు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఎంతో అవసరమని అందుకే ఆమెకు కార్పొరేషన్ కమిషనర్ గా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించి వినియోగించుకుంటున్నామని తెలిపారు. ఒక సీనియర్ అధికారి కమిషనర్ గా ఉండడం వల్ల రామగుండంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవకాశం దొరికిందని తెలిపారు.




# కార్మికులను మోసం చేసిన సింగరేణి, కాంగ్రెస్ ప్రభుత్వం

**–అర్జీ–3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య – గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:** వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి చేసిన చేసిందని అర్జీ–3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అన్నారు. దీనికి నిరసనగా అన్ని గనులపై మంగళవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ2024–25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లకు 2360 కోట్లు మాత్రమే ప్రకటించి 4034 కోట్లు పక్కకు పెట్టడం అంటే సింగరేణి కార్మిక వర్గానికి ఆర్థిక దోపిడికి గురి చేయడమేనని అర్జీ 3 ఉపాధ్యక్షులు నాగలి సాంబయ్య విమర్శించారు అర్జీత్రీలోని ఓసిపి 1 ఓసిపి టు ఎల్ పి మరియు సిహెచ్పి ఎస్ అండ్ పిసి కార్యాలయం వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులంతా నల్లబ్యాడ్జీ ధరించి కార్మికులకు లాభాలలో న్యాయమైన వాటా ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేశారు ఐదు లక్షలు లాభాల వాటా రావలసిన కార్మికునికి లక్ష 95 వేలకే పరిమితం చేయడం సింగరేణి కార్మిక వర్గం శ్రమను దోచుకోవడమేనని గత సంవత్సరం సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలియదు కానీ ఈ సంవత్సరం 34% లాభాలలో చెల్లిస్తామన్నామని చెప్పి 6394 కోట్లలో 2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడమంటే వాస్తవ లాభాలలో 12.8% మాత్రమే లాభాల వాటా కార్మిక వర్గానికి చెందిందని ఇటువంటి ప్రక్రియ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే మొదలైందని దీనిపై పోరాడాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనడం శోచనీయమని గత సంవత్సరం కూడా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటించడం జరిగిందని ఇకనైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, పాశం



శ్రీనివాస్ రెడ్డి, ఉరడి రమేష్, గట్టు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు చిప్ప సురేష్, వి వి గౌడ్డే, దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, వీరగోని సంతోష్ గౌడ్, కాంతి యాదవ్, నాయకులు పూసల శేఖర్ కొప్పుల, సురేష్ గడ్డం మహేష్ బర్ల సుధాకర్ బొడ్డు సమ్మయ్య కాసర్ల తిరుపతి గాండ్ల సతీష్ పిడుగు సురేష్ ప్రదీప్ గౌడ్ రమేష్ చంద్రశేఖర్ తిరుపతి రవీందర్ భాస్కర్ సుధాకర్ టి వెంకటేష్ గౌట్టే శ్రీనివాస్ బండి రాజా గౌడ్ కుమార్ రాజేష్ రమేష్ తిరుపతిరావు సంతోష్ ఎస్కే ముజఫర్ అలీ కమటం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -23 అక్షరం న్యూస్**



అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్టు, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**-ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో పాల్గొన్న డి.ఎం.హెచ్.ఓ**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీలి అన్నారు.మంగళవారం ఆయుర్వేద దినోత్సవం అని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్, లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్. అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ,లి ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్దకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద ప్రాముఖ్యత ,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్, వైద్యులు మహేష్, అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక,మారుతి , శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి - ఆర్జీ-3, జిఎం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.మంగళవారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని, ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, ఎస్ ఈ చక్రవర్తి, సివిల్ ఈఈ మనోజ్, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు పటిష్ట కార్యాచరణ

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**దశల వారీగా వరి కోతలు జరిగేలా చర్యలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు ట్యాగ్ చేయాలి**

**ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్‌బీ**

వానాకాలం 2025 సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు వ్యవసాయ శాఖ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి వానాకాలం 2025 సీజన్ పంట కొనుగోలు సమయంలో సన్న రకం ధాన్యానికి కనీసం మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతకు సంబంధించి ఏమైనా వివాదాలు తలెత్తితే వ్యవసాయ విస్తరణ అధికారులు పరిష్కరించాలని, అదే సమయంలో సన్న రకం ధాన్యం నాణ్యత ను మండల వ్యవసాయ అధికారులు పరిష్కరించాల్సి ఉంటుందని అదనప కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించుటకు గాని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు ఇస్తూ ఒకే సమయంలో కాకుండా దశలవారీగా వరి కోతలు చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వరి కోతలు క్రమ పద్ధతిన జరిగేలా చూడాలని, కోతల సమయంలో హార్వెస్టర్లు 18 కంటే ఎక్కువ ఆర్.పి.ఎం నడిచేలా చూడాలని తద్వారా కోతల సమయంలోనే తాలూ చేత వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరే చేయవచ్చని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారికి ట్యాగ్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు రైతుకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండబెట్టి టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు. కౌలు రైతులు పేద రైతులు చిన్నచిన్న కమతాలను సాగు చేస్తున్న రైతులు, ప్రభుత్వ భూములలో అటవీ భూములలో పంటలు పండించే చిన్న కారు రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వ లేరని, వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి తగు ధ్రువీకరణ పత్రంతో 50 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు చేపట్టవచ్చని , 50 క్వింటాళ్ళకు మించి నట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:**

తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలను మండలంలోని వాసవి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటను ఆడి చూపరులను ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జక్కుల కుమారస్వామి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మ పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జక్కుల కుమార స్వామి, వైస్ ప్రిన్సిపల్ కోమల, ఉపాధ్యాయులు అరవింద్, శ్రీనివాస్, మానస, శిరీష, వరలక్ష్మీ, మేఘన, సతీష్,రాజు, కిరణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దొంకేన రవి నియామకం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

ప్రముఖ ప్రజా ఉద్యమకారుడు, సీనియర్ న్యాయవాది అయిన దొంకేన రవిని ప్రభుత్వం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది. ఈ పదవిని స్వీకరించిన సందర్భంగా దొంకేన రవి తన గత పోరాటాలను, భవిష్యత్ లక్ష్యాలను వెల్లడించారు. తన విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటాలు చేశానని తెలిపారు. డీఎన్ఆర్ లా కాలేజీ, భీమవరం ఆంధ్ర యూనివర్సిటీల్లో చదువుతున్నప్పుడు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపినట్లు గుర్తు చేసుకున్నారు. గిరిజన ప్రాంతాలైన పాడేరు, రంపచోడవరం సందర్శించి, అక్కడి ప్రజల మధ్య ఐక్యత కోసం కృషి చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించి, తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జేఏసీలలో కీలక సభ్యుడిగా పనిచేసి ఉద్యమానికి తన వంతు సహకారం అందించానని వివరించారు. పెద్దపల్లిలో న్యాయవాదిగా పనిచేస్తున్న కాలంలో ఇటుక బట్టీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పోరాటం కొనసాగించినట్లు తెలిపారు. ఈ ప్రజా సేవలను గుర్తించి ప్రభుత్వం తనకు ఈ కీలక పదవిని అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఎంపీ గడ్డం వంశీ,కోదండరాం, ఎమ్మెల్సీ విజయశాంతి, మాజీ జెడ్పీటీసీ సారయ్య గౌడ్‌తో పాటు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి మరింత సేవ చేస్తూ, ప్రజలకు న్యాయం అందించడమే తన ప్రధాన లక్ష్యమని దొంకేన రవి పేర్కొన్నారు. తన అనుభవాన్ని, న్యాయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యులకు సైతం న్యాయం అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు

# సీనియర్ జర్నలిస్టుకు మదర్ థెరిస్సా అవార్డు అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ మండల ఆంధ్రప్రభ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ కు మదర్ థెరిస్సా అవార్డును తెలంగాణ సాంస్కృతిక మరియు వసుంధర విజ్ఞాన వికాస మండలి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఈ అవార్డును అందజేయడం జరిగింది. జబ్బార్ వన్ గత 33 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో వార్తలు రాస్తూ లైన్స్ క్లబ్ సభ్యునిగా ఉంటూ పేద ప్రజలకు చేయూతనివ్వడం జరుగుతుంది. అలాగే గుండారం గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే నేనున్నాను అంటూ వారికి తమ వంతుగా సహాయం చేయడం జరుగుతుంది. కులమతాలకు అతీతంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడంతో ఆయనను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి అధ్యక్షుడు చదువు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసెంట్ కటకూరి శంకర్ లు ఈ అవార్డుకు ఎంపిక చేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ తెలుగు సాహిత్య అకాడమీ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి చేతిలో మీదుగా అవార్డును అందజేయడం జరిగింది.



# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.

ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ లో చిల్డ్రన్స్ పార్కులు ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ జోన్ -1, జోన్ -2 లో ఆర్.ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం, ఓసిపి-1 ఉపరితల గని లో నూతనంగా వచ్చిన బిఇఎం ఎల్ కంపెనీ షావల్స్ క్యాబిన్ సాంకేతిక లోపాలను మరమత్తులు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని సంక్షేమ అధికారి విభాగం, పిఏ విభాగం కు సరిపడా గదులను, లాకర్స్ ఏర్పాటు చేయడం, ఓసిపి - 2 ఉపరితల గనిలో లైట్ వెహికిల్ విభాగం, డోజర్ భాగంలో ఫిట్ ను ఏర్పాటు చేయడం, ఓసిపి-2 పరితల గని ఎంఎస్ఎఫ్ చుట్టూ గోడ, ఫెన్సింగ్ ఎత్తు లేపడం, 702 స్పైడర్ ఏరియా సెక్యూరిటీ గార్డు ఉండడానికి పర్మనెంట్ పోస్ట్ ఏర్పాటు చేయడం, కంపెనీలో పని చేస్తున్న మహిళ ఉద్యోగులకు ఆపరేటర్స్ ఎంపిక కోసం 35 సంవత్సరాల వయోపరిమితి కాకుండా 40 సంవత్సరాలకు పెంచడం, ఓసిపి-1 ఉపరితల గని ఎస్ అండ్ డి లోని డి.సి ఎలక్ట్రికల్ విభాగం నందు 24 వోల్ట్స్ బ్యాటరీ చార్జర్ను మర మ్మతులు చేయడం, సిహెచ్పి కి వచ్చి, వెళ్ళే ఉద్యోగులకు బిటి రోడ్డు, సిసి రోడ్డు వేయించి, వాటర్ స్ప్రే చేయడానికి ట్యాంకర్ ను ఏర్పాటు చేయడం, ఆర్.జి-3, ఎపిఎ ఏరియా లో ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాత్మక సమావేశం లో ఇచ్చిన సమస్యల పరిష్కారాలు, వాటి ప్రస్తుత పరిస్థి తులు లాంటి అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవి ధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ, టి.మల్లిక, ఏరియా ఇంజినీర్లు వై.వి. శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ, పర్స నల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ రావుల పాప య్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, అధికారులు సునీల్ ప్రసాద్, మనోజ్, ప్రవీణ్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసితోనే ఎన్టిపిసి ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణ... పని భారం తగ్గిస్తాం

## యాజమాన్యంతో భయపడకుండా పోరాడేది ఐఎన్టియుసి..... జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

యాజమాన్యాలతో సరైన పద్ధతిలో లో వ్యవహరిస్తూ చర్చల ద్వారా అనేక ఒప్పందాలు చేసిన చరిత్ర ఐఎన్టియుసికి ఉందని, మెరుగైన కొత్తవేత సవరణ తో పాటు పలు డిమాండ్ల సాధన ఐఎన్టియుసి ఆధ్వర్యంలోనే సాధించగలుగుతామని ఐ ఎన్ టి యు సి. జాతీయ కార్యదర్శి, ఎన్ టి పి సి ఉద్యోగుల ఎన్ బి సి కమిటీ సభ్యుడు బాబర్ సలీం పాషా అన్నారు. మంగళవారం టౌన్షిప్ లోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న జరగనున్న ఎన్ టి పి సి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు కార్మికుల భవిష్యత్తును నిర్ణయించేది అని అన్నారు. 2027 లో జరగనున్న ఎన్ టి పి సి ఉద్యోగుల కొత్త వేతన సవరణ అత్యంత కీలకమైనదని అధిక ఫిట్మెంట్ బెనిఫిట్ ఐఎన్టీయూసీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్టీపీసీ లో ప్రతి సంవత్సరం పదవి విరమణతో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడంతో ఉన్న ఉద్యోగులపై పని బారం పెరుగుతుందని ఇందుకోసం ఇటీవల జరిగిన ఎన్ జే పి సి సమావేశంలో డైరెక్టర్ హెచ్ఆర్ తో కొత్త ఉద్యోగం గురించి చర్చించగా త్వరలోనే వర్క్ మెన్ ఉద్యోగాల నియమపకానికి హామీ ఇచ్చారని అన్నారు. అదేవిధంగా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ విధానంలో మరో ఐదు సంవత్సరాలు కొనసాగించాలని కోరగా అందుకు హామీ ఇచ్చారని అన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు కూడా 65 సంవత్సరాల పెంచాలని కోరినట్టు చెప్పారు. వీటిని పూర్తిస్థాయిలో సాధించే సత్తా ఐఎన్టియుసికే ఉందని అన్నారు, ఎన్ టి పి సి ఉద్యోగుల పి ఆర్ పి (గతంలో ఎక్స్గ్రేషియా) చెల్లించే వాటిని ఈసారి ఎన్టిపిసికి లభించిన లాభాల నుండి గత సంవత్సరం కంటే అధికంగా ఇవ్వాలని ఇప్పటికే డిమాండ్ చేశామని వీటిని ఈసారి వేతనాలతో కలిపి ఇచ్చేందుకు ఎన్టిపిసి సిద్ధంగా ఉందని అన్నారు ఉద్యోగుల క్యారియర్ డెవలప్మెంట్ (సిడిపి) అమలు చేయిస్తామని అంతేకాక చదువుల అర్హత కలిగిన ఉద్యోగులందరికీ సిడిపి ద్వారా సౌకర్యం కల్పిస్తామని అన్నారు, మెడికల్ గ్రౌండ్ లో బదిలీల కోసం ఎగ్జిక్యూటివ్స్ జరుగుతున్న విధంగా మానస స్కీమ్ అందుబాటులోకి తీసి అందరికీ మేలు జరిగే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు గుర్తింపు ఎన్నికల్లో బిఎమ్ఎస్ నాయకులు కార్మికులను మోసగించే విధంగా తప్పుడు వాగ్దానాలు చేస్తూ మభ్యపెడుతున్నారని అన్నారు, ఎన్టిపిసి నవంబర్ 7తో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఉద్యోగులకు రెండు లక్షల రూపాయలు చేస్తే బంగారు నాణెం ఇవ్వాలని అన్నారు, దేశవ్యాప్తంగా గల ఎన్ టి పి సి ప్రాజెక్టులలో అత్యధికంగా ఐఎన్టీయూసీ గెలుపొంది బలమైన యూనియన్ గా ఉందని అన్నారు, ఎన్ టి పి సి కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో బి ఎం ఎస్ విఫలం చెందిందని, అధికారంలో ఉన్న పార్టీ అని చెప్పుకుంటున్న బిఎమ్ఎస్ ఎన్బిసి సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయించలేదని అడిగారూ . కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడు లు మార్చి కార్మికులకు తీరని ద్రోహం జరుగుతున్న బిఎంఎస్ పట్టించుకోవడంలేదని అన్నారు ఇలాంటి సంఘాన్ని గుర్తింపు ఎన్నికల్లో గెలిపిస్తే కార్మికులకు నష్టం జరుగుతుంది అని అన్నారు రామగుండం ఎన్టీపీసీ 46 సంవత్సరాల చరిత్రలో ఐఎన్టీయూసీకి అత్యధికంగా 20 సార్లు కార్మికులు ఓటు వేసి గెలిపించారని ఈసారి ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు ఆరేపల్లి రాజేశ్వర్ కృష్ణయ్య ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ సంధినేని గోపాల్రావు మణికంఠ, చిట్టబోయిన భాస్కర్, సత్యనారాయణ కందుల స్వామి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూమల చందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు .


# సింగరేణి కార్మికుల లాభాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వ కుట్ర: కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి కార్మికుల శ్రమతో సాధించిన వాస్తవ లాభాలను పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం అంకెల గారడీ చేసి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆరోపించారు. వాస్తవ లాభాలపై 34 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం,2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 4701 కోట్ల రూపాయల లాభాలు సాధించింది. వీటిలో 33% అనగా 1551.33 కోట్ల రూపాయలు కార్మికులకు ఇవ్వవలసి ఉండగా, 'డెవలప్మెంట్' పేరిట 2289 కోట్ల రూపాయలు మళ్లించి, కేవలం 2412 కోట్లపై 796 కోట్లు మాత్రమే పంపిణీ చేశారు. దీంతో కార్మికులకు కేవలం 16.93% లాభాల వాటా మాత్రమే అందిందని ఆమె తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ లాభాలు 6394 కోట్ల రూపాయలు సాధించినప్పటికీ, 34% లాభాలు అంటే 2173.96 కోట్లు కార్మికులకు ఇవ్వవలసి ఉండగా, మళ్లీ రూ.4034 కోట్లను 'డెవలప్మెంట్' పేరిట మళ్లించారని ఆమె ఆరోపించారు. దీంతో కేవలం 2360 కోట్లపై 34% లెక్కించి రూ.802.4 కోట్లు మాత్రమే పంపిణీ చేయడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికులకు రూ.16.6 కోట్లు కలుపుకుని మొత్తం రూ.819 కోట్లు పంపిణీ చేయడం వలన, వాస్తవానికి కార్మికులకు కేవలం 12.8% లాభాల వాటా మాత్రమే అందిందని పేర్కొన్నారు.

# మెసెంజర్ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హామీ




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లాల్లోని మండల విద్యా వనరుల కేంద్రం( ఎం ఆర్ సి ) లలో పనిచేస్తున్న మెసెంజర్ల కు %+%. ఓ. ఎమ్మెస్ నెంబర్.60 ప్రకారం వేతనాలు ఇప్పించుటకు కృషిచేస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హామీ ఇచ్చారని మెసెంజర్ల సంఘము రాష్ట్ర భాద్యులు బానోతు భిక్షపతి తెలియచేశారు. ఈ మేరకు హన్మకొండ లోని పి ఆర్ టి యు భవన్ లో ఎమ్మెల్సీ ని కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. జీవో నెంబర్.60 లో పేర్కొన్న విదంగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగా మెసెంజర్ల కు కూడా వేతనాలు అందించాలని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని అన్నారు.గత నాలుగు సంవత్సరాలు గా వేతనాల పూర్తి స్థాయిలో అందలేదని,ఈ మేరకు హైదరాబాద్ లో ఉన్నతాధికారులతో మాట్లాడి, వెంటనే ఉత్తర్వులు అందేలా చూస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని అన్నారని మెసెంజర్ల సంఘం భాద్యులు.బానోతు బిక్షపతి ఎం ఆర్ సి మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధరావత్ శ్రీనివాస్ రావు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోటి మెసెంజర్లు కలిసి వినతి పత్రాన్ని ఇచ్చినారు తెలియచేసారు.

# కల్వచర్ల గ్రామంలో స్వచ్ఛత హే సేవా - ఆరోగ్య శిబిరం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీలో మంగళవారం స్వచ్ఛత హే సేవా కార్యక్రమం లో భాగంగా గ్రామాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ స్వశక్తి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించి, తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉండటంతోపాటు, దాన్ని నివారించడానికి పోషకాహారం తీసుకోవడం అవసరమని తెలిపారు.మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ "గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు" అని గ్రామస్తులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎ సి ఆర్ పి సీసీ బండి శ్రీధర్, ఏఎన్ఎం తార, వి వో ఏ లు, ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు నగదు రహిత లావాదేవీలు చేయాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్ :-**

మహిళా సంఘాలలో పూర్తిగా నగదు రహిత లావాదేవీలు చేపట్టాలని మహబూబాబాద్ ఏపీడి శ్రీనివాస్ సంఘ సభ్యులకు తెలియజేశారు మంగళవారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మదర్ తెరిసా గ్రామైక్య సంఘం స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశానికి సంఘం అధ్యక్షురాలు శాంత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మహబూబాద్ జిల్లా ఏపీడి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలు డిజిటల్ చెల్లింపులు, యూపీఐ పేమెంట్లు అన్ని గ్రామ సంఘాలలో స్వయం సహాయక సంఘాలలో సభ్యులు నగదు రహిత లావాదేవీలు చేపట్టాలని అవగాహన కల్పించారు అంతేకాకుండా ప్రతి సభ్యురాలు డిజిటల్ ఇండియా వైపు మొగ్గు చూపాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు పేమెంట్లు మొత్తం మొబైల్ ద్వారానే చెల్లింపులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల ఏపీఎం కృష్ణమూర్తి, సిసి నళిని వివోఏలు సాంబయ్య,శ్రీనివాస్ సీఆర్పీలు కోమల,రేణుక,సుజాత, మహిళా సంఘాల ప్రతినిధులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్ :-**



ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోప్పరి కృష్ణ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ పనిచేస్తున్నాడు. కేసముద్రం బ్రహ్మంగారి తండాకు చెందిన బాధావత్ నవీన్ ఓ బేకరీలో పనిచేస్తున్నాడు మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ సమీపంలో తన జేబులో నుంచి ఏడు వేల రూపాయలు పోగొట్టుకున్నాడు.తిరిగి మళ్లీ బేకర్ కి వస్తున్న క్రమంలో తన జేబులో చేయి పెట్టి చూడగా డబ్బులు లేకపోయేసరికి వెంటనే రోడ్డుపై అటు ఇటు తిరుగుతుండగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొప్పెర కృష్ణ పిలిచి ఏంటి వెతుకుతున్నావని అడగగా నా ఏడు వేల రూపాయలు జేబులో నుంచి ఎక్కడో కింద పడిపోయాయని చెప్పాడు. వెంటనే అతడు ఆ డబ్బులు నాకు దొరికాయని ఇదిగో తీసుకోమని ఇచ్చాడు. అతడి నిజాయితీకి పలువురు అభినందనలు తెలిపారు.

# రోగ నిరోధక వ్యవస్థ.. అపోహలు-నిజాలు

అపోహ: విటమిన్ సి తీసుకుంటే జలుబు తగ్గుతుంది.

వాస్తవం: విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూనిటీ) పనితీరుకు అండగా నిలుస్తుంది. కానీ, ఆరోగ్యవంతులైన పెద్దల్లో సాధారణ జలుబును నివారించలేదని అధ్యయనాలు తెలుపుతున్నాయి. విటమిన్ సి లోపం రోగ నిరోధక వ్యవస్థను బలహీనపర్చవచ్చు కానీ, సప్లిమెంట్లు తీసుకున్నంత మాత్రాన వైరల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకోలేదు. అయినప్పటికీ, కొన్ని పరిశోధనల ప్రకారం జలుబుగా ఉన్నప్పుడు రోజుకు 2 గ్రాముల విటమిన్ సి తీసుకుంటే దాని తీవ్రత 20 శాతం వరకు తగ్గించగలదు. కాబట్టి, నివారణ చర్యగా ముందుగా తీసుకునే కంటే జబ్బుగా ఉన్నప్పుడు విటమిన్ సి తీసుకుంటే మరింత ప్రభావం చూపుతుంది.

అపోహ: పరిశుభ్రత (హైజీన్) రోగ నిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంది.

వాస్తవం: మన శరీరం లోపల, శరీరంపై ఉండే సూక్ష్మజీవుల సమూహంలో మార్పులకు అలర్జీతో వచ్చే వ్యాధులు పెరగడానికి లంకె ఉంటుంది. మంచి బ్యాక్టీరియాను పోషించుకోవడం అత్యవసరం. అయితే, అతిసారం, న్యుమోనియా వంటి హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి చేతులు కడుక్కోవడం, నాణ్యమైన ఆహారం తినడం లాంటి పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లు పాటించాల్సిందే. అలాగని అతికి పోకుండా కనీస శుభ్రత పాటించడం మాత్రం మర్చిపోకండి.

అపోహ: టీకాల కంటే సహజ రోగ నిరోధకతే మంచిది. వాస్తవం: ఇన్ఫెక్షన్ సోకిన తర్వాతనే శరీరంలో సహజ నిరోధకత అభివృద్ధి చెందుతుంది. అయితే సహజ నిరోధకత కొన్ని ఇబ్బందులతో వస్తుంది. పైగా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వేర్వేరుగా ఉంటుంది. అధ్యయనాల ప్రకారం టీకాలు వ్యాధుల ప్రమాదం లేకుండా బలమైన, లక్షిత రోగ నిరోధకతను అందిస్తాయి. కాబట్టి, ఇన్ఫెక్షన్ మీద ఆధారపడటం కంటే టీకాలతో సురక్షితమైన, నమ్మకమైన ఇమ్యూనిటీని సమకూర్చుకోవచ్చు. అపోహ: వయసు పెరుగుతుంటే రోగ నిరోధకత తగ్గుతుంది.వాస్తవం: రోగ నిరోధకత అన్నిసార్లూ వయసుతోపాటు తగ్గిపోదు. వయసుతోపాటు ఇమ్యూనిటీ వైఫల్యానికి కారణమయ్యే ఇమ్యునోసెనెసెన్స్ కారణంగా కొత్త ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గొచ్చు. కానీ, పెద్దలు పాత ఇన్ఫెక్షన్లు, టీకాల కారణంగా అభివృద్ధి చెందిన జ్ఞప్తి కణాలను (మెమరీ సెల్స్) నిలిపి ఉంచుకోగలరు. అలా ఇవి గతంలో పోరాడిన రోగ కారక క్రిములకు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి.



## రోజూ పాలను అసలు ఏ సమయంలో తాగాలి..?



పాలలో మన శరీరానికి ఉపయోగపడే దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఒక్క విటమిన్ సి తప్ప పాలలో అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ పాలను తాగితే శరీరానికి కావల్సిన పోషకాలు అన్నింటినీ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పాలను తాగితే అందులో ఉండ క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పాల ద్వారా మనకు సహజసిద్ధంగా క్యాల్షియం లభిస్తుంది. ఇక ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపం బారిన పడుతున్నారు. అలాంటి వారు రోజూ పాలను తాగితే ఈ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉండడమే కాదు, శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

ఎముకల దృఢత్వానికి.. పాలలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలు బలంగా మారేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కొవ్వు తీసిన పాలను సేవించడం వల్ల గుండె పోటు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. అలాగే పాలను తాగితే హైబీపీ కంట్రోల్ అవుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాల పెరుగుదలకు అవసరం అయ్యే అనేక పోషకాలు పాలలో ఉంటాయి. పాలలో ఉండే ప్రోటీన్లు కండరాలను నిర్మించేందుకు, కండరాల మరమ్మత్తులకు సహాయ పడతాయి. వ్యాయామం చేసిన తరువాత పాలను తాగితే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే కండరాలు నిర్మాణమవుతాయి.

గుండె ఆరోగ్యానికి.. పాలలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే కండరాల కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో రాత్రి పూట పిక్కలు పట్టుకుపోవడం వంటి సమస్యలు ఉండవు. అలాగే నాడీ మండల వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది. పాలలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మాణం చేయడంతోపాటు కండరాల దృఢత్వానికి పనిచేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. పాలలో ఉండే రైబోఫ్లేవిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా చూస్తుంది. ఇలా పాలను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అయితే పాలను ఏ సమయంలో తాగాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఏ సమయంలో తాగాలి..పాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తాగవచ్చు. నిద్రలేమి సమస్య ఉన్నవారు రాత్రి నిద్రకు ముందు పాలను తాగాలి. ఇక మిగిలిన ఎవరైనా సరే ఉదయం తాగితే మంచిది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు ఉదయమే లభిస్తాయి. ఉదయం వ్యాయామం చేసిన అనంతరం పాలను తాగవచ్చు. లేదా బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పాలను తాగవచ్చు. ఇలా పాలను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పాలలో ఉండే పోషకాలన్నింటినీ పొందవచ్చు. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇమ్యూనిటీ పెరిగి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజూ పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఏ పాలు మంచివి?

పాలు.. అద్భుతమైన పౌష్టికాహారం. చిన్నప్పటి నుంచీ తాగుతూనే ఉంటాం. ఎక్కువగా ఆవు, గేదె, మేక పాలను తీసుకుంటాం. అయితే, వీటిలో ఏ పాలు మంచివి? అనేవిషయంలో ఇప్పటికీ అయోమయమే! ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఏ పాలలో ఎలాంటి పోషకాలు ఉంటాయో.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో వివరిస్తున్నారు.

శిశువుకు తల్లి పాలే ఉత్తమం. ఆ తర్వాతి స్థానం ఆవు పాలదేనని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యులు. కొవ్వు తక్కువగా ఉండే ఆవుపాలు.. జీర్ణక్రియకు మంచివి. నవజాత శిశువులకూ ఇట్టే జీర్ణమవుతాయి. గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాంతో అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే, చిన్నారులకు ఆవుపాలు తాగించడమే మంచిది. ఆవు పాల తర్వాత ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు అందించేవి.. మేక పాలు. ఇందులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి.శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడుతాయి. మేక పాలు తాగడం వల్ల టీబీ, డెంగ్యూ, కొన్నిరకాల పేగు వ్యాధుల నుంచీ ఉపశమనం లభిస్తుంది. మేక పాలు శరీరంలో సంతోషకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కీళ్లనొప్పులతోపాటు ఆర్థరైటిస్ నొప్పుల నుంచీ బయటపడేస్తాయి. ఇక కొవ్వు అధికంగా ఉండే గేదె పాలు.. శరీర ఎదుగుదలకు, శరీరంలో మాంసం, కొవ్వు అభివృద్ధికి మేలు చేస్తాయి. శరీర బలాన్ని పెంచుతాయి.

# కోడిగుడ్లను తింటే మంచిది..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు.

ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రోటీన్లు అధికం..రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు.కంటి చూపు మెరుగు పడుతుంది..కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### ఎన్ని గుడ్లను తినాలి..?

**ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి..**

అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రాత్రి పూట ఈ ఆహారాలను తినండి..

## పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పట్టేస్తుంది..

ప్రస్తుత తరుణంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడంతోపాటు ఆలస్యంగా భోజనం చేయడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి సరిగ్గా నిద్ర పట్టడం లేదు. దీంతో రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ రాత్రి భోజనం అనంతరం తీసుకున్నట్లయితే దాంతో మైండ్ రిలాక్స్ అవడమే కాకుండా పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారని, నిద్ర కూడా చక్కగా పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిద్ర బాగా పట్టాలంటే అందుకు ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు, మద్యం సేవించాల్సిన అవసరం అసలే లేదు. పలు ఆహారాలను రోజూ రాత్రి పూట తీసుకుంటే చాలని అంటున్నారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కివి పండ్లు..రోజూ రాత్రి భోజనం చేసిన అనంతరం కివి పండ్లను తింటే మైండ్ రిలాక్స్ అవుతుంది. గాఢ నిద్ర పడుతుంది. పడుకున్న



వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కివి పండును తినడం వల్ల మన శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక మన మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర గాఢంగా వచ్చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి పూట భోజనం చేసిన తరువాత కివిని నాలుగు వారాల పాటు తిన్న పేషెంట్లలో నిద్ర బాగా పట్టిందట. కివి పండ్లను తినని వారిలో నిద్ర సరిగ్గా పట్టలేదట. అలాగే కివి పండ్లను తిన్నవారు రాత్రి పూట నిద్ర లేచే సంఖ్య కూడా తగ్గిందని సైంటిస్టులు చెబుతున్నారు. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నిద్ర బాగా వచ్చేలా చేస్తాయని అంటున్నారు. కనుక రోజూ రాత్రి భోజనం అనంతరం ఒక కివి పండును తింటుంటే గాఢ నిద్రలోకి జారుకోవచ్చు.

**గుమ్మడికాయ విత్తనాలు..**

గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. గుమ్మడికాయ విత్తనాల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో మెగ్నిషియం శాతం పెరుగుతుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల శరీరానికి మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గాబా అనే ఒక న్యూరో ట్రాన్స్‌మిటర్‌ను యాక్టివేట్ చేస్తుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కనుక రోజూ రాత్రి గుమ్మడికాయ విత్తనాలను తింటే మంచిది. ఉదయం వీటిని నానబెట్టి అదే రోజు రాత్రి వీటిని తింటే మేలు జరుగుతుంది.


# పెసలను ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా..

మనకు తినేందుకు ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం జంక్ ఫుడ్‌నే తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు బేకరీలలో ఐటమ్స్ లేదా బజ్జీలు, పునుగులు వంటి చిరు తిండ్లను తింటున్నారు. వీటి వల్ల తాత్కాలికంగా మనకు జిహ్వా చాపల్యం అయితే తీరుతుంది. కానీ ఇవి మన ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయవు సరికదా.. అనారోగ్య సమస్యలనే కలిగిస్తాయి. దురదృష్టవశాత్తూ చాలా మంది అనారోగ్య కరమైన ఆహారాలనే రోజూ తింటున్నారు. అయితే సాయంత్రం సమయంలో అలాంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన స్నాక్స్ తింటే దీంతో ఆరోగ్యానికి ఆరోగ్యం, పోషకాలకు పోషకాలు రెండూ లభిస్తాయి. ఇక ఈ రెండింటినీ అందించే ఆహారాల్లో పెసలు చాలా ముఖ్యమైనవని చెప్పవచ్చు. పెసలను రోజూ మొలకెత్తించి తినవచ్చు. లేదా ఉడకబెట్టి తినవచ్చు. ఎలా తిన్నా సరే పెసల వల్ల మనకు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..పెసలను రోజూ తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు. పెసలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. పెసలలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదపడుతుంది. పెసలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను ఉడకబెట్టి తింటే ఎంతో ఫలితం ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కడిగేసినట్లు క్లీన్ అవుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడి ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

జీర్ణ సమస్యలకు..పెసలను రోజూ తినడం వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి సమస్య ఉండదు. అలాగే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పెసలను తింటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

క్యాన్సర్, గుండె పోటు రాకుండా..పెసలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.



పెసలను రోజూ తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు డయాబెటిస్ లేని వారికి అది వచ్చే రిస్క్ తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వీటిని తింటే గర్భంతో ఉన్న మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. బిడ్డకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇవి శిశువు ఎదుగుదలకు దోహదం చేస్తాయి. పెసలను తినడం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పెసలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## శివాజీ నగర్ మార్కెట్లో నగరపాలక సిబ్బంది శ్రమదానం




జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళ వారం శివాజీ నగర్ మార్కెట్ లో నగర పాలక సంస్థ సిబ్బంది శ్రమదానం చేసి పరిసరాలు , ఆవరణ పరిశుభ్రం చేశారు. మార్కెట్ వ్యాపారులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతో పాటు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , వార్డు అధికారి మహేష్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ లు శ్రీనివాస్ రెడ్డి , దయానంద్ , మెప్మా ఆర్ పి సుజాత , ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ , కరుణాకర్ , మహేందర్ ,మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.




# యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి









**• జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం కల్పిస్తున్న బ్యాంకు రుణాలను పొంది చిన్న తరహా పరిశ్రమలు, పలు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ కోరారు, మంగళవారం ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ కాకతీయ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ యువతీయుల కోసం ఎం ఎస్. ఎం. ఇ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి వడ్డేపల్లి రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం బ్యాంకులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు, అదేవిధంగా బ్యాంకులో అందిస్తున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని ఎప్పటికప్పుడు రుణాలను చెల్లిస్తూ బ్యాంకులకు సహకరించాలని కోరారు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు కోసం జిల్లా పరిశ్రమల శాఖ వద్ద మరింత సమాచారం పొంది యువత ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డి జి ఎం అపర్ణ రెడ్డి జిల్లా పరిశ్రమల అధికారి తో పాటు ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ తాజ్ పాల్గొన్నారు.

# కష్ట పడ్డాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాను..చందన నక్కేవార్

మద్నూర్ / సెప్టెంబర్ 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు గ్రామాలలో విద్యార్థుల యొక్క ప్రతిభ ఆదరంగా వారు ఉన్నత స్థానాలను అదిగమించడం జరుగుతుంది. చదువు కు పేదరికం , పల్లెటూర్లు అడ్డురాదని మరోసారి గ్రామ స్థాయి విద్యార్థులు నిరూపించడం జరుగుతుంది. మద్నూర్ ఉమ్మడి డోంగ్లీ మండలమైన హాసన్ (చిన్న) టాక్లి, గ్రామానికి చెందిన శంకర్ నక్కేవార్ రవళి దంపతుల కూతురు చందాన నీట్ పరీక్షలో ప్రతిభ నైపుణ్యం తో మంచి మార్కులు సాధించి ఎం.బి.బి. యస్.సీటు సాధించడం జరిగింది. చిన్న గ్రామానికి చెందిన దళిత బిడ్డ చందన నక్కేవార్ పట్టుదల, కృషి, దృఢ సంకల్పం, తపన, ద్యాస తో చదివి ఎం.బి.బి.యస్ నల్గొండ జిల్లాలోని సూర్యాపేట వైద్య కళాశాలలో చేరడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు శంకర్ నక్కేవార్ కు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. వైద్య



చదువు చేపట్టుతున్న చందన నక్కేవార్ మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి, ఉపాధ్యయులు చెప్పిన పాఠ్యంశాన్ని క్రమ శిక్షణ తో వినాలని కోరారు. చదువు సాధన చేయడం వలన అనుకున్న లక్ష్యాన్ని చేరడం సులభం అనీ తెలిపారు. చదువు మన ఉజ్వల భవిష్యత్తు అనీ గ్రహించి శ్రమించాలని కోరారు. ముఖ్యంగా సెల్ ఫోన్లను పూర్తి స్థాయిగా దూరం పెట్టాలని కోరారు. నిరంతరం చదువుతే చదువు వృధా కాదని భవిష్యత్తుకు గట్టి పునాది పడటం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మండలాల గ్రామ స్థాయి విద్యార్థులు మంచిగా చదివి లక్ష్యాలను సాధించి తమ తల్లిదండ్రుల, గ్రామం, ఉపాధ్యాయుల యొక్క పేరు ప్రఖ్యత సాధించాలని కోరారు. ఉమ్మడి మండలానికి చెందిన ముగ్గు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఏం. బి. బి. ఎస్. సీట్లు సాధించడం వారి యొక్క చదువు, కృషి, పట్టుదలకు నిదర్శనం అనీ ఉమ్మడి మండలాల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది.

## పండుగ పూట సేవా హస్తం..!

**శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో- రెండు నెలల రేషన్, కొత్త బట్టలు అందజేత**



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఓ పేద కుటుంబానికి అండగా నిలిచారు. మంచిర్యాల జిల్లా సోమగూడెం సమీపంలోని దుబ్బపల్లిలో నివసిస్తున్న ఓరం కార్తీక్ అనే నిరుపేద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుం పనిచేయని స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం కాలులు కూడా పనీ చేయక, పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కూడిన కుటుంబాన్ని పోషించేందుకు సామర్థ్యం లేక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న అతనికి పండుగ పూట కనీస అవసరాలు కూడా నెరవేర్చలేని దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న గోదావరిఖని ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి, కార్తీక్ కుటుంబానికి రెండు నెలల వరకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులతోపాటు కొత్త బట్టలు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు కార్తీక్, సురేష్, రాంచందర్, వాసు, శాంతికి, సేవా సమితి సభ్యులతోపాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, సబ్యులు కుట్కురి శాంతి, కొండలు రమాదేవి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. శ్రీ సీతారామ సేవా సమితి ఈ తరహా మానవీయ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఎంతోమంది గుండెల్లో స్థానం సంపాదించుకుంటోం దని సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ అన్నారు.


## రెండవ రోజుకు చేరుకున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 23: దసరా పండుగను పురస్కరించుకొని ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రంలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో శక్తి స్వరూపిణి అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో గాయత్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజలు చేసి అమ్మవారిని కొలిచారు. అనంతరం శ్రీరామదాసు భజన మండలి సేవా సొసైటీ ఆధ్వర్యంలో గొల్లపల్లి ఈశ్వరమ్మ బృందం సభ్యులు కుంకుమ పూజలతో పాటు భజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ చైర్మన్ లగిశెట్టి బిక్షపతిబాలమణి. పులి అంజనేయులు, గంగాధర్, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా చెల్పూరి విష్ణమాచారి నియామకం



కరీంనగర్/ చిగురుమామిడి/అక్షరం న్యూస్

బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన చెల్పూరి విష్ణమాచారి నీ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ సంఘం ఆజ్ఞానుసారం సంఘ నిబంధనలకు లోబడి త్రికరణ శుద్ధితో పనిచేస్తానని వారి నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# నిధులు లేక మందగించిన పారిశుద్ధ్యం పనులు

**• కంపు కొడుతున్న మురికి కాలువలు**

**• అంటువ్యాధులకు నిలయంగా మూర్తి కాలువలు**

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో గ్రామంలో మురుగునీరు పోయడానికి నిర్మించిన కాలువలు పూర్తిగా మురుగు నీటితో నిండిపోయి విపరీతమైన దుర్వాసన వెదజాలుతూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు గ్రామంలో వశిష్ట స్కూల్ సమీపంలో ఓ ఇంటి సమీపంలో చేసిన నిర్మాణం పూర్తిగా మురుగునీరు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది పూర్తిగా కాలువ నిండిపోయి నీరంతా రోడ్ పై ప్రవహిస్తుందని పూర్తిగా మురికికుంటగా తయారై దుర్వాసన కారణంగా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు జ్వరం దద్దర్లు చర్మవ్యాధులు డెంగ్యూ టైఫాడు వ్యాధులు వాపించే ప్రమాదం ఉందని ఇంత జరుగుతున్న ఇప్పటివరకు దాన్ని పట్టించుకున్న నాథుడు లేదని దీనివల్ల ప్రజలకు తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున వెంటనే అధికారులు



స్పందించి వ్యర్థాలను తొలగించి నీటిని నిలవకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

- వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్23((అక్షరం న్యూస్)

హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.

# వర్షం పడిందంటే అంతే సంగతులు

**ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి**



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ పరిధిలోని జమ్మికుంట, సుల్తానాబాద్ ప్రధాన రహదారి పరిస్థితి దయనీయంగా మారి ప్రజల నిత్యజీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చినుకు పడినా గుంటలతో నిండిపోయే ఈ రహదారి, వర్షం కురిసినప్పుడల్లా చెరువులా మారిపోతోంది. చిన్న పుట్లు, గుంటలు పెద్ద మడుగులుగా మారి వాహనదారులకు నరకయాతన అనిపించే పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు నిలిచిపోవడంతో రహదారి స్పష్టంగా కనబడక బైకులు జారిపడటం, ఆటోలు, కార్లు ఇరుక్కుపోవడం, బస్సులు సైతం సాఫీగా ప్రయాణించలేకపోవడం వంటి సమస్యలు ప్రతిరోజూ చోటుచేసుకుంటున్నాయి.

ప్రజలు పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు ఎటువంటి శ్రద్ధ కనబరచలేదు. రాత్రి వేళల్లో స్ట్రీట్ లైట్లు వెలిగినా, నీరు నిలిచిపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే పలువురు వాహనదారులు గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిరోజూ ఈ దారిలో ప్రయాణించాల్సి రావడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.జమ్మికుంట, సుల్తానాబాద్ రహదారి ఈ ప్రాంత ప్రజలకు జీవనాడి లాంటిది. గ్రామీణ ప్రజల రాకపోకలు, విద్యార్థుల విద్యాసంస్థలకు వెళ్లడం, వ్యవసాయ పంటల రవాణా మొత్తం ఈ రహదారిపైనే ఆధారపడి ఉంది. వర్షాకాలంలో ఈ రహదారి పరిస్థితి మరింత దయనీయమై, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే స్థితి ఏర్పడింది. అందువల్ల సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మత్తులు, గుంటలు పూడ్చివేత, రోడ్డు బలపరిచే పనులు చేపట్టాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. రహదారిని బాగు చేసి సౌకర్యవంతమైన రవాణా వసతి కల్పించడం ప్రభుత్వ అత్యవసర కర్తవ్యం అని వారు పేర్కొన్నారు. వర్షం పడితే నరకయాతనగా మారుతున్న ఈ రహదారి సమస్యను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని గ్రామ ప్రజల కోరుతున్నారు.



# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !



హైదరాబాద్,సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్దిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

- మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
- పార్టీకి సంబంధం లేదని వెల్లడి
- వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
- ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం

ఖమ్మం,సెప్టెంబర్23((అక్షరం న్యూస్)

మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్÷-కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు-, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటు-ందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటు-న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు- తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యం లో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు- మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు- తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటు-న్నట్టు- ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు- వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు- 28 మంది కేంద్ర కమిటీ- సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు- పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల పక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు-, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు- వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల పక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు- పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

## బేబీబంప్‌తో కత్రినా కైఫ్



బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు. కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.

## పవన్, చిరు కాంబోలో మూవీ

**రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్**



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు. మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. చిరం జీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.



# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.




# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

**కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి**

'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు




చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

## టీమిండియాకు ఐసీసీ భారీ జరిమానా!


ఆస్ట్రేలియాతో సిరీస్‌ను కోల్పోవడమే కాకుండా, భారత మహిళా క్రికెట్ జట్టుకు ఐసీసీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ ఈ జరిమానా విధించింది. జట్టు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుపై కూడా జరిమానా విధించబడింది. ఆ జట్టు కూడా నిర్ణీత సమయంలో తమ ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఇప్పుడు భారత జట్టు ఈ తప్పు చేసింది. భారత జట్టు నిర్ణీత సమయం కంటే 2 ఓవర్లు తక్కువ వేసింది, దానివల్ల ఈ నష్టం జరిగింది. భారత జట్టు ఆస్ట్రేలియాపై మూడో వన్డేలో 43 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 412 పరుగులు చేయగా, దానికి సమాధానంగా భారత జట్టు 369 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన సెంచరీతో 125 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె స్ట్రైక్ రేట్ 198 కావడం విశేషం. మంధాన 63 బంతుల ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టింది. ఈ క్రీడాకారిణి కేవలం 50 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. మంధాన కాకుండా దీప్తి శర్మ 72 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. అలాగే, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా 35 ఓవర్లలో 52 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లు ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను గెలిచి సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. భారత జట్టు వన్డే సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, ప్రపంచ కప్‌కు దాని సన్నాహాలు పక్కాగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ ఆస్ట్రేలియాపై 100 సగటుతో 300 పరుగులు చేసింది. ఇందులో ఆమె 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ చేసింది. దీప్తి శర్మ కూడా 66 సగటుతో 132 పరుగులు చేసింది. బౌలింగ్‌లో క్రాంతి గౌడ్ 5 వికెట్లు తీసి మంచి ప్రదర్శన కనబరిచింది. అరుంధతి రెడ్డి, దీప్తి శర్మ చెరో 4 వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు సొంత గడ్డపై జరగబోయే ప్రపంచ కప్‌లో భారత జట్టు ఎలా ఆడుతుందో, అది తన మొదటి ప్రపంచ కప్ గెలవగలదా అనేది చూడాలి. భారత మహిళా జట్టు సిరీస్ కోల్పోయినప్పటికీ, ఈ మ్యాచ్‌లలో వారి బ్యాటింగ్‌లో ఉన్న దూకుడు ప్రశంసనీయం. స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్ ప్రపంచ కప్‌లో జట్టుకు చాలా ఉపయోగపడుతుంది. స్లో ఓవర్ రేట్ అనేది ఒక చిన్న తప్పే అయినా, ఐసీసీ నిబంధనల ప్రకారం జరిమానా తప్పదు. ఈ పొరపాట్ల నుండి నేర్చుకుని ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన టీమిండియా ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## మోడీ స్ఫూర్తిదాయక నేత: జాన్వీకపూర్



భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.

## ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా



అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఒపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షోతో పాటు- డిస్ట్రిక్ట్ర్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.



# ఘనంగా బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక

**చరిత్ర సృష్టించిన ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ**

2025 ఏడాదికిగానూ ఫుట్‌బాల్‌కు సంబంధించిన బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. సెప్టెంబర్ 23న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని థియేటర్ డ్యూ షాటెలెట్ వేదికగా బాలన్ డీఓర్ 69వ ఎడిషన్ అవార్డులు ప్రదానం చేశారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫుట్‌బాల్ అవార్డుల్లో బాలన్ డీఓర్ ఒకటి. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీలు చరిత్ర సృష్టించారు.ఔస్మాన్ డెంబెలె 2024-25 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పారిస్ సెయింట్- జెర్మెన్ (%భూా+%) జట్టుకు సేవలు అందించాడు. మొత్తం 35 గోల్స్ సాధించడంతో పాటు 14 అసిస్ట్స్ సైతం అందించాడు. లిగ్ 1, ఫ్రెంచ్ కప్ ముఖ్యంగా యూఈఫ్‌ఏ ఛాంపియన్స్ లీగ్ టైటిల్ విజేతగా నిలపడంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ విజయంతో ఔస్మాన్ డెంబెలె అవార్డు గెలిచిన 6వ ఫ్రెంచ్ ఫుటుబాల్ ఆటగాడిగా నిలిచాడు. ఐటానా బోన్మాటీ వరుసగా 3వసారి వీమెన్ బాలన్ డి'ఓర్ 2025 అవార్డు గెలిచింది. 2018లో ఈ అవార్డు ప్రారంభించినప్పటి నుండి 3వ సారి అవార్డు దక్కించుకుని ఈ ఘనత సాధించిన మొదటి ప్లేయర్ అయింది. అలాగే, పారిస్ సెయింట్-జెర్మెన్, ఆర్సెనల్ జట్లు పురుషులు, మహిళల ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ క్లబ్ జట్లుగా నిలిచాయి. లూయిస్ ఎన్‌రికే, సరినా విగ్‌మన్ పురుషుల, మహిళల జోహాన్ క్రూఫ్ ట్రోఫీ సాధించారు. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ సహాబాలన్ డి'ఓర్ 2025 అవార్డు వేడుకలో విజేతలుగా నిలిచారు.

లమినే ఎమల్ అనే 18 సంవత్సరాల టీనేజ్ సంచలనం ఫుట్‌బాల్ లో అత్యుత్తమంగా ఎదుగుతున్న ప్లేయర్‌గా కాపా ట్రోఫీని రెండవసారి గెలుచుకున్నాడు. బార్సెలోనా మహిళల కోపా ట్రోఫీని కైవసం చేసుకుంది. విక్కీ లోపెజ్ ఈ అవార్డును గెలిచిన మొదటి మహిళగా నిలిచింది.ఇటలీ, మాంచెస్టర్ సిటీ గోల్‌కీపర్ జియాన్‌లూజీ డొనారుమ్మా %భూా+%కి మొదటి %ఖజుఖీూా% ఛాంపియన్స్ లీగ్ టైటిల్ రావడంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతడిని యాచిన్ ట్రోఫీ వరించింది. %జుఖ=ూా% మహిళల %ఖజుఖీూా% టైటిల్ గెలిపించడంలో కీలకంగా వ్యవహరించిన ఇంగ్లాండ్ కు చెందిన హాన్నా హాంప్టన్ మహిళల యాచిన్ ట్రోఫీని గెలుచుకుంది. %ఝుఋఝ% ఫౌండేషన్ సోక్రటెస్ అవార్డు నెగ్గింది. ఇది ఫుట్‌బాలర్ కు మానవతావాద సేవలకు గుర్తింపుగా ఇచ్చే అవార్డు. ఈ ఫౌండేషన్ %భూా+% మేనేజర్ లూయిస్ ఎన్‌రికేకి చెందినదని తెలిసిందే. తన కుమార్తె క్యాన్సర్ బారిన పడి చనిపోవడంతో అందుకు గుర్తుగా పేదలు, చిన్నారులకు సేవలు చేసే వారిని సత్కరిస్తున్నారు.

## జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.



# రౌఫ్ ఓవరాక్షన్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్

పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఓవరాక్షన్‌కు టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా హరీస్ రౌఫ్ అతిగా ప్రవర్తించాడు. భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను తన చర్యలతో కవ్వించాడు. అభిషేక్ శర్మతో గొడవకు దిగాడు.అయితే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ అతను చేసిన సంజ్ఞలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత్‌కు చెందిన 6 రఫెల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు సైగలు చేశాడు. హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ పాకిస్థాన్ మాత్రం అతని అండగా నిలుస్తుంది. ఆ దేశానికి చెందిన మహిళా క్రికెటర్లు, ఫుట్ బాల్ ప్లేయర్లు హరీస్ రౌఫ్‌కు అండగా 6-0 సంజ్ఞలు చేస్తున్నారు.అతని సతీమణి సైతం హరీస్ రౌఫ్‌ను వెనకెసుకొచ్చింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం మాత్రం తామే గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది. అయితే ఈ మ్యాచ్ రోజే హరీస్ రౌఫ్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయమో లేక మ్యాచ్ తర్వాతో తెలియదు కానీ.. హరీస్ రౌఫ్ సైగలను మడిచి పెట్టుకోవాలని సంజ్ఞలు చేశాడు. ఈ వీడియోతో పాటు హరీస్ రౌఫ్ సంజ్ఞలను ఎడిట్ చేసి కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. కౌంటర్ అదిరిపోయిందని కామెంట్ చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన 6 రఫేల్ జెట్లను కూల్చామని పాకిస్థాన్ అబద్ధపు ప్రకటన చేసింది. ఇప్పటి వరకు ఈ 6 జెట్ ఫ్లైట్స్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు. కానీ ఆ దేశ ఆటగాళ్లు ఇదే విషయాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.




## అనసవరంగా కవ్వించారు..

- **బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు**
- **పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా**

టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హరీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్థానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఓటములను కప్పి పుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

**తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం**

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.



బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609